www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
శుక్రవారం
13-03-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 83
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 10

## నల్ల ముఖానికి సదువెందుకు..

- జంగిల్ నుంచి వచ్చారు..టీసి ఇచ్చి పంపండి
- కిడ్నీ స్టోన్ తో ఇంటికి వెళ్లిన విద్యార్థిని అవమానించిన ఏఎన్ఎం
- మీ పేరెంట్స్ లేబర్ ముఖాలంటూ వేదిస్తున్నారు:విద్యార్థిని
- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన విద్యార్థిని తల్లిదండ్రులు
- మెదక్ లోని బాలికల రెసిడెన్సియల్ స్కూల్ లో దారుణం

2










## తెల్లాపూర్ ఏ-బ్లాక్‌లో..

సిరి ఎఫెక్ట్


# హెచ్ఎండిఏ భూముల కబ్జాలపై కలకలం!





- 'సిరి' కథనాలతో కదిలిన అధికార యంత్రాంగం
- హెచ్ఎండిఏ , రెవెన్యూ ఉమ్మడి సర్వే ప్రారంభం
- మాయమైన ఫెన్సింగ్.. విస్మయానికి గురైన అధికారులు
- నిబంధనలకు పాతర.. మున్సిపల్ అధికారులపై ఆరోపణలు
- రాజకీయ ఒత్తిళ్లు.. పారదర్శకతపై సందేహాలు

3



తెల్లాపూర్ సాయిబాబా నగర్ ఎబ్లాక్ పరిధిలోని హెచ్ఎండిఏ ప్రభుత్వ భూములపై జరుగుతున్న కబ్జాలపై 'సిరి' పత్రిక వరుసగా ప్రచురించిన కథనాలు అధికార యంత్రాంగంలో చలనం తెచ్చాయి. ప్రభుత్వ భూములపై జరుగుతున్న అక్రమాలను వెలికితీసేందుకు హెచ్ఎండిఏ మరియు రెవెన్యూ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఉమ్మడి సర్వేను ప్రారంభించారు. భూముల అసలు స్థితిగతులను తెలుసుకునేందుకు అధికారులు ప్రాంతాన్ని పరిశీలిస్తూ పలు వివరాలు సేకరిస్తున్నారు.

రామచంద్రపురం, (సిరి న్యూస్)



4

## ప్రజా ప్రతినిధులకు చట్టాలపై అవగాహన ఉండాలి!

- ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- కందిలో ప్రజా పాలనప్రగతి ప్రణాళిక సమావేశం



8

## ప్రజా ప్రతినిధులు ప్రజా సేవే లక్ష్యంగా పని చేయాలి


- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

# ఒత్తిడి తగ్గితే.. విజయం మీ వెంటే



### కష్టంగా కాదు.. ఇష్టంగా చదువు!

- పరీక్షల సమయంలో జాగ్రత్తలు తప్పనిసరి
- విజయం కోసం మంచి అలవాట్లు పెంచుకోండి
- భయం వదిలేయ్.. ధైర్యంగా ముందుకు వెళ్లు!
- సమయాన్ని సరిగ్గా వాడితే మార్కులు ఖాయం
- పరీక్షల ముందు మనసు ప్రశాంతంగా ఉంచు
- చిన్న ప్రయత్నం.. పెద్ద విజయం!
- ఆలోచన సరిగా ఉంటే ఫలితం చక్కగా ఉంటుంది





5

పదవ తరగతి పరీక్షలు ఈనెల 14వ తేదీ నుండి ప్రారంభం అవుతున్నాయి. కష్టపడి చదివితే విజయం సాధిస్తాం. అలాగని మరి ఒత్తిడితో చదివితే అసలుకే మోసం అవుతుంది. ఇన్నాళ్లు చదివింది ఒక ఎత్తు అయితే ఇక నుంచి చదివేది మరొక ఎత్తు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే ఫలితాలు ఘనంగా ఉంటాయి. మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి అయితే పరీక్షలు అనగానే విద్యార్థులలో వ్యక్తం అయ్యే భయాందోళనలో వారి జ్ఞాపకశక్తిని ప్రభావితం చేస్తాయి ఫలితంగా చదివినవి బుర్రకెక్కని పరిస్థితి ఎదుర్కొంటారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని దూరం చేసి పరీక్షల భయం పోగొట్టేందుకు సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం.

- గుమ్మడిదల, సిరి న్యూస్





# రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది!

- **ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 12(సిరి న్యూస్):**రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉద్యాన యాంత్రీకరణ పథకం ద్వారా ఆధునిక వ్యవసాయ యంత్రాలను సబ్సిడీపై అందిస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం కలెక్టరేట్ సముదాయ ఆవరణలో ఉద్యాన యాంత్రీకరణ పథకం ద్వారా రైతులకు మినీ ట్రాక్టర్లను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు ఎస్సీ, ఎస్టీ రైతులకు ఒక్కోటి రూ.4.9 లక్షల విలువ గల 20 హెచ్‌పి కెపాసిటీ మినీ ట్రాక్టర్లను 60 శాతం సబ్సిడీతో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వ్యవసాయం మరియు ఉద్యాన రంగాల అభివృద్ధికి యాంత్రీకరణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. చిన్న, సన్నకారు రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతులు ఆధునిక పద్ధతులు, యంత్రాలను వినియోగించి సాగు ఖర్చును తగ్గించుకోవడంతో పాటు ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించారు. రైతుల ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, రైతులకు అండగా ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వరరావు, డీఆర్‌డీఓ జ్యోతి తదితర జిల్లా అధికారులు, సంబంధిత లబ్ధిదారులు పాల్గొన్నారు.



# నల్ల ముఖానికి సదువెందుకు




- జంగిల్ నుంచి వచ్చారు..టిసి ఇచ్చి పంపండి
- కిడ్నీ స్టోన్ తో ఇంటికి వెళ్లిన విద్యార్థిని అవమానించిన ఏఎన్ఎం
- మీ పేరెంట్స్ లేబర్ ముఖాలంటూ వేదిస్తున్నారు:విద్యార్థిని
- కలెక్టర్ కు పిర్యాదు చేసిన విద్యార్థిని తల్లిదండ్రులు
- మెదక్ లోని బాలికల రెసిడెన్సియల్ స్కూల్ లో దారుణం

**మెదక్ ప్రతినిధి, మార్చి12(సిరి న్యూస్)** నల్ల ముఖానికి సదువేందుకు.. మీ పేరెంట్స్ లేబర్ ముఖాలు.. టిసి ఇచ్చి పంపించండి అంటూ ఓ విద్యార్థినిని అవమానపరుస్తూ స్కూల్ ఏఎన్ఎం, ప్రిన్సిపాల్ లు వేదించారు.స్కూల్ కి రావద్దంటూ సూటిపోటి మాటలు తిట్టారు. ఈ సంఘటన మెదక్ పట్టణంలోని తెలంగాణ బాలికల రెసిడెన్సియల్ స్కూల్ లో వెలుగులోకి వచ్చింది. సదరు విద్యార్థిని,ఆమె తల్లిదండ్రులు గురువారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ను కలిసి వేధింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని





విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలోని తెలంగాణబాలికల రెసిడెన్షియల్ స్కూల్ లో ఈ అమానవీయ ఘటన జరిగింది. కొల్చారం మండలం నాయిని జలాల్ పూర్ కు చెందిన ఎల్లం, జ్యోతి ల కుమార్తె మనస్విని మెదక్ లోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ లో ఏడో తరగతి చదువుతుంది. ఫిబ్రవరి 20 న కడుపు నొప్పి రావడం తో స్కూల్ నిర్వాహకులు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. స్కూల్ కు వెళ్ళిన తల్లిదండ్రులు విద్యార్థిని మనస్విని ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయించారు. స్వల్పంగా కిడ్నీలో రాళ్లు వచ్చాయని మందులతో పాటు ఎక్కువగా ఎక్కువగా నీళ్ళు తాగితే సరిపోతుందని వైద్యులు చెప్పడం తో మళ్ళీ స్కూల్ కు వెళ్ళారు. కానీ కిడ్నీ సమస్య పూర్తిగా తగాకే రావాలని చెప్పారు. దీనితో స్కూల్ లో చేర్పించి వెళ్లిపోగా మళ్ళీ అసవ్యస్థత కు గురి కావడంతో తల్లింద్రులుమళ్ళీ వచ్చారు. అదే స్కూల్ లో ఉన్న ఏఎంఎమ్ ను నొప్పి పై ఆరా తీస్తే తిక్క తిక్కగా సమాధానం చెప్పినట్లు తల్లిదండ్రులు చెప్పారు. జంగిల్ నుంచే వచ్చే వారిని స్కూల్లో ఎందుకు చేర్చుకుంటారని తల్లిదండ్రులు ముందే అనడంతో తీవ్ర అవమానంగా భావించారు. టిసి ఇచ్చి పంపేయాలని చెప్పడం వివాదంగా మారింది. విద్యార్థిని తో పాటు తల్లింద్రులు నల్లగా ఉండడం వల్లనే ఏఎన్ఎం అసబ్య వాఖ్యలు చేసినట్టు చెబుతున్నారు. అయినా స్కూల్లో చేర్చుకోవాలని బ్రతిమిలాడినా కిడ్నీ లో స్టోన్ లు తగ్గినట్టు డాక్టర్ సర్టిఫికెట్ తీసుకు వస్తేనే జాయిన్ చేసుకుంటామని ప్రిన్సిపాల్ తో పాటు సిబ్బంది చెప్పినట్టు విద్యార్థి తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థి నల్లగా ఉండడం మూలంగా స్కూల్ లో చేర్చుకోకుండా ఇలా అవమానకరంగా మాట్లాడినట్టు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏఎన్ఎం తో పాటు స్కూల్ లో చేర్చుకోకుండా అడ్డుకున్న వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ విషయం పై ప్రిన్సిపల్ తారా సింగ్ మాట్లాడుతూ అలా మాట్లాడం తప్పేనని, విచారణ చేసి చర్యలు తీసుకుంటారని చెప్పారు.








## తెల్లాపూర్ ఏ-బ్లాక్‌లో..

# హెచ్ఎండిఏ భూముల కబ్జాలపై కలకలం!





- 'సిరి' కథనాలతో కదిలిన అధికార యంత్రాంగం
- హెచ్ఎండిఏ , రెవెన్యూ ఉమ్మడి సర్వే ప్రారంభం

తెల్లాపూర్ సాయిబాబా నగర్ ఎబ్లాక్ పరిధిలోని హెచ్ఎండిఏ ప్రభుత్వ భూములపై జరుగుతున్న కబ్జాలపై 'సిరి' పత్రిక వరుసగా ప్రచురించిన కథనాలు అధికార యంత్రాంగంలో చలనం తెచ్చాయి. ప్రభుత్వ భూములపై జరుగుతున్న అక్రమాలను వెలికితీసేందుకు హెచ్ఎండిఏ మరియు రెవెన్యూ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఉమ్మడి సర్వేను ప్రారంభించారు. భూముల అసలు స్థితిగతులను తెలుసుకునేందుకు అధికారులు ప్రాంతాన్ని పరిశీలిస్తూ పలు వివరాలు సేకరిస్తున్నారు.

రామచంద్రపురం, (సిరి న్యూస్)

### మాయమైన ఫెన్సింగ్.. విస్మయానికి గురైన అధికారులు


సర్వే నంబర్ 323 పరిధిలోని ప్రభుత్వ భూమిని రక్షించేందుకు గతంలో ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ పూర్తిగా మాయమైపోవడం అధికారులను సైతం విస్మయానికి గురి చేసింది. ఇది సాధారణ ఘటన కాదని, పక్కా ప్రణాళికతోనే ఫెన్సింగ్ తొలగించి కబ్జాలకు మార్గం సుగమం చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల సర్వే ప్రారంభమవడంతో కబ్జారాయుళ్లలో ఆందోళన నెలకొన్నట్లు స్థానికులు చెబుతున్నారు.

### నిబంధనలకు పాతర.. మున్సిపల్ అధికారులపై ఆరోపణలు

లేఅవుట్ ప్రకారం కనీస రోడ్డు సౌకర్యం కూడా లేని ప్లాట్లకు సైతం మున్సిపల్ అధికారులు నిర్మాణ అనుమతులు ఇవ్వడం వెనుక ఉన్న కారణాలపై స్థానికులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి అక్రమ నిర్మాణాలకు ఎలా సహకరిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం, నిర్వాకం కారణంగానే ప్రభుత్వ భూములపై ఈ స్థాయిలో కబ్జాలు జరిగాయని ఆరోపిస్తున్నారు.

### 'సిరి' కథనాలకు అసలైన ప్లాట్ ఓనర్ల మద్దతు

ప్రభుత్వ భూములపై జరుగుతున్న అక్రమాలను వెలికితీసేందుకు 'సిరి' పత్రిక చేసిన ధైర్యవంతమైన ప్రయత్నాన్ని అసలైన ప్లాట్ ఓనర్లు అభినందిస్తున్నారు. నిజాలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పాత్ర కీలకమని వారు పేర్కొంటున్నారు. ఈ సర్వేలో హెచ్ఎండిఏ డిఇఇ వేణుగోపాల్ రావు, హెచ్ఎండిఏ ఏఇఇ రమేష్ బాబు, హెచ్ఎండిఏ సర్వేయర్ దేవానంద్, హెచ్ఎండిఏ ఏఎం దివ్య, మండల సర్వేయర్ రాంబాద్రా, ఆర్ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





### రాజకీయ ఒత్తిళ్లు.. పారదర్శకతపై సందేహాలు

సర్వే ప్రక్రియ పారదర్శకంగా సాగుతుందా లేదా అన్న దానిపై స్థానికుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు తప్పుడు సర్వే నివేదిక ఇవ్వొచ్చనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పూర్తిస్థాయి విచారణ జరిపి ప్రభుత్వ భూములను రక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.








# ప్రజా ప్రతినిధులకు చట్టాలపై అవగాహన ఉండాలి !

- **ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**
- **కందిలో నూతన ప్రజాప్రతినిధులతో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక సమావేశం**

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 12(సిరి న్యూస్):**నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం ,సంగారెడ్డి జిల్లా కంది ఎల్.ఎన్. కన్వెన్షన్ హాల్‌లో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య నేతృత్వంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్లు, గ్రామ సర్పంచులు, కౌన్సిలర్లకు ఏర్పాటు చేసిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమ అవగాహన సదస్సుకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ... ప్రతి ప్రజాప్రతినిధికి తన గ్రామం, పట్టణం అభివృద్ధి చేయాలనే లక్ష్యం ఉంటుందని, అందుకోసం పంచాయతీరాజ్, మున్సిపల్, అటవీ శాఖ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌ను ఐదు దశలు, పది అంశాలుగా రూపొందించిందని తెలిపారు.మార్చి 6నుండి జూన్ 12 వరకు నిర్వహించే ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ మంత్రి దామోదర్ పిలుపునిచ్చారు . వచ్చే నెల ఏప్రిల్ 2 నుంచి గ్రామాల్లో గ్రామసభలు, పట్టణాల్లో వార్డు సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరై ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి భవిష్యత్ కార్యాచరణ రూపొందించి అంకితభావంతో పనిచేస్తూ ప్రజల విశ్వాసం పొందుతారని సూచించారు. పని తీరుతోనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని, సేవాభావంతో పనిచేసే ప్రజాప్రతినిధులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని



మంత్రి పేర్కొన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యత నిస్తూ ప్రజాపాలన ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల్లో మహిళలే అధికంగా ఉన్నారని తెలిపారు. మహిళా శక్తి రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే నిధులు ఎలా సమకూర్చుకోవాలి, గ్రామాల్లో రెవెన్యూ, అటవీ భూములను రక్షించుకోవడం, పంచాయతీరాజ్ చట్టాలను సర్పంచులు తెలుసుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. నేర్చుకుంటూ ముందుకు సాగితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి సూచించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు,



గర్భిణీలు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు , పోలీస్, రవాణా శాఖల ద్వారా రహదారి భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాలఅమలు, సంక్షేమ పథకాల అమలులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ పథకాల లబ్దిదారులను గుర్తించడం, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, హాస్టళ్ల పరిశుభ్రతపై పర్యవేక్షణ చేయాలని సూచించారు. రైతులకు పంటలపై మార్గదర్శకాలు, బీమా పథకాల అవగాహన, ఎరువులు-విత్తనాల లభ్యత, విద్యా రంగంలో పాఠశాలల మౌలిక వసతుల మెరుగుదల, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ, పోటీ పరీక్షల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే యువత, క్రీడల అభివృద్ధికి క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహిళా సాధికారత, స్వయం ఉపాధి,



స్వయం సహాయక సంఘాల బలోపేతం, బాల్య వివాహాల నివారణ, మహిళల భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ నిషేధం, మొక్కల సంరక్షణ, వనమహోత్సవం ఏర్పాట్లు, పర్యావరణ అవగాహన ర్యాలీలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ... అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలంటే ప్రజా ప్రతినిధులు చట్టాలు, విధానాలపై అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతారని తెలిపారు . గ్రామసభలద్వారా లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ పథకాలు అందించేందుకు ఈ అవగాహన కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి తగిన ప్రణాళికలు రూపొందిస్తే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి పథంలో ముందంజలో ఉంటాయని తెలిపారు. టి.జి.ఐ.ఐ.సీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజల కోసమేననీ, ప్రజాప్రతినిధులు ప్రజల్లో ఉండి అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని అన్నారు. జహీరాబాద్ నిమ్జ్ పారిశ్రామిక ప్రాంతం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్లాస్టిక్ నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు తమ ఐదు సంవత్సరాల పాలనలో గ్రామాలు, పట్టణాలను అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, అటవీ సంరక్షణకు కృషి చేయాలని, మున్సిపాలిటీలలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యాచరణను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫయిమ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, గ్రామ సర్పంచులు, కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.








# ఒత్తిడి తగ్గితే..
# విజయం మీ వెంటే

- కష్టంగా కాదు.. ఇష్టంగా చదువు!
- పరీక్షల సమయంలో జాగ్రత్తలు తప్పనిసరి
- విజయం కోసం మంచి అలవాట్లు పెంచుకోండి
- భయం వదిలేయ్.. ధైర్యంగా ముందుకు వెళ్లు!
- సమయాన్ని సరిగ్గా వాడితే మార్కులు ఖాయం
- పరీక్షల ముందు మనసు ప్రశాంతంగా ఉంచు
- చిన్న ప్రయత్నం.. పెద్ద విజయం!
- ఆలోచన సరిగా ఉంటే ఫలితం చక్కగా ఉంటుంది

పదవ తరగతి పరీక్షలు ఈనెల 14వ తేదీ నుండి ప్రారంభం అవుతున్నాయి. కష్టపడి చదివితే విజయం సాధిస్తాం. అలాగని మరి ఒత్తిడితో చదివితే అసలుకే మోసం అవుతుంది. ఇన్నాళ్లు చదివింది ఒక ఎత్తు అయితే ఇక నుంచి చదివేది మరొక ఎత్తు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే ఫలితాలు ఘనంగా ఉంటాయి. మార్చి 14 వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి అయితే పరీక్షలు అనగానే విద్యార్థులలో వ్యక్తం అయ్యే భయాందోళనలో వారి జ్ఞాపకశక్తిని ప్రభావితం చేస్తాయి ఫలితంగా చదివినవి బుర్రకెక్కని పరిస్థితి ఎదుర్కొంటారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని దూరం చేసి పరీక్షల భయం పోగొట్టేందుకు సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం. - గుమ్మడిదల, సిరి న్యూస్

## ఒత్తిడి కి కారణాలివే

- చదువు విషయంలో ఇతరులతో పోల్చుకుంటూ లోలోపలే కుమిలిపోవడం.
- తనపై తనకు నమ్మకం లేకపోవడం ఇతరులతో పోల్చుకుంటూ తాను సాధిస్తానో లేదో అంటూ కుంగిపోవటం.
- ప్రయత్నానికి మించిన లక్ష్యాన్ని పెట్టుకోవడం
- గతానికి సంబంధించిన పరీక్షల ఫలితాలను పదేపదే గుర్తు చేసుకోవడం
- ఆరోగ్య సమస్యలు కుటుంబ సమస్యలు, స్నేహితుల నుంచి వచ్చే విమర్శలు వీటన్నిటిని మైండ్ లో పెట్టుకుంటే ఒత్తిడికి గురి కావలసిన పరిస్థితి వస్తుంది . పరీక్షలు అంటే భయం లేకుండా ప్రశాంత వాతావరణంలో రాస్తున్నానంటూ మెదడులో ఆలోచించుకోవాలి.

## టీవీలకు దూరం... దూరం

- విద్యార్థులు మీలోని ఇష్టాన్ని ఏకాగ్రతను శక్తి సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకొని లక్ష్యాన్ని సాధించడానికి సిద్ధం కావాలి
- ఇంతవరకు రాసిన పరీక్షలలో ఎ మెటీరియల్ను అనుసరించారో దాన్నే అనుసరించాలి
- పరీక్షలు ముగిసే వరకు పండుగలు, శుభకార్యాలు వీలైనంత దూరం ఉండండి.
- పరీక్షలు ప్రారంభం ముందు నుండి పరీక్షలు పూర్తయ్యే వరకు టీవీలతో పాటు థియేటర్లలో సినిమాలు చూడడం మానేయండి.
- ఒకవేళ ఒత్తిడి పెరిగితే మానసిక ప్రశాంతత కోసం పది నిమిషాల పాటు మీకు నచ్చిన పాటలు వినండి లేదంటే ధ్యానంలో కూర్చుండి

## ఉపాధ్యాయులు గమనించండి

- విద్యార్థుల శక్తి సామర్థ్యాలు గమనించి తగిన ప్రోత్సాహం ఇవ్వాలి
- అందరిని సమానంగా అభినందిస్తూ సూచనలు ఇవ్వాలి .
- మీ సబ్జెక్టు మాత్రమే కాకుండా అన్ని సబ్జెక్టుల పైన విద్యార్థులకు మీకు తెలిసినంతలో బోధించాలి
- విద్యార్థులకు ఏదైనా సందేహాలు ఉంటే కాలయాపన లేకుండా వేను వెంటనే వారి సమస్యలను తీర్చాలి.

## తల్లిదండ్రులు మీరు కూడా...

- పిల్లలకు ప్రశాంత వాతావరణన్ని కల్పించి ప్రిపరేషన్ కొనసాగించేలా చూడాలి
- చదువు విషయంలో ఇతరులతో పోల్చుకుంటూ విమర్శించకండి
- సాధ్యమైనంత వరకు వేడుకలకు దూరంగా ఉండండి దీనివల్ల పిల్లల మనసు పరీక్షల మీద కేంద్రీకృతమవుతుంది.
- పిల్లల ప్రిపరేషన్ ను పరిశీలిస్తూ లోపాలు ఉన్నట్లయితే సరిచేసి సజావుగా సాగేలా ప్రోత్సహించాలి
- మార్కెట్లో లభించే పలు రకాల పుస్తకాలు కొని వాటిని కూడా చదవాలని సూచించాలి.
- పిల్లలు అలసి పోయినట్లు అనిపిస్తే వారితో సరదాగా కొంత సమయం గడపండి
- ఏ ఏ విషయాల్లో అనవసర సమయాన్ని వృధా చేస్తున్నారు గమనించి వారి వారి ప్రిపరేషన్ ను ఎంత డిస్టబ్ అవుతుందో కాస్త నవ్వుతూ వివరించండి.

## ఆహారపు అలవాట్లు మార్చుకోవాల్సిందే

- దాహాన్ని పుట్టించే మసాలా కారం వంటి ఆహారy పదార్థాలకు దూరంగా ఉండాలి .
- వేసవిలో పరీక్షలు కాబట్టి మజ్జిగ నిమ్మరసం గ్లూకోజ్ వంటి ద్రవ పదార్థాలను ఎక్కువగా తాగాలి.
- ఒకేసారి ఎక్కువగా తినడం వల్ల నిద్ర వస్తుంది కొంత విరామం ఇస్తూ ఆహారం తీసుకోవాలి.
- క్రమ పద్ధతిలో నిద్రకు ఉపక్రమించాలి.
- చదువుకునే ప్రదేశాన్ని ప్రశాంతంగా ఉంచుకొని అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచుకోవాలి.
- పాత ప్రశ్న పత్రాలను తిరిగేసి సమాధానాలు దొరకని ప్రశ్నలకు ఉపాధ్యాయుల సలహాలు తీసుకోవాలి.





# దోమడుగు 18వ వార్డులో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి



- త్వరిత పరిష్కారానికి చర్యలు
- మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్

**గుమ్మడిదల, మార్చి 12 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు 18వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ తెలిపారు. స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు వార్డు కౌన్సిలర్ నర్సంపల్లి రాజిరెడ్డి గురువారం గ్రామంలో పర్యటించి కాలనీలలోని పలు సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, సీసీ రోడ్ల దుస్థితి, త్రాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు, చెత్త తొలగింపులో ఆలస్యం, స్ట్రీట్ లైట్లు సరిగా పనిచేయకపోవడం, విద్యుత్ సంబంధిత సమస్యలపై స్థానికులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని వాటిని మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లినట్లు కౌన్సిలర్ తెలిపారు. ప్రజల సమస్యలను అతి త్వరలో పరిష్కరించేలా మున్సిపల్ అధికారులు చర్యలు చేపడతారని చైర్మన్ తెలిపారు. మున్సిపల్ పరిధిలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ప్రతి వార్డులో మౌలిక వసతులను మెరుగుపరచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మున్సిపాలిటీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని చైర్మన్ తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభిశెట్టి రాజశేఖర్, నాయకులు మద్ది శేఖర్ రెడ్డి, కృష్ణ, కిషోర్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను వెల్లడించారు.

# నల్ల పోచమ్మతల్లి కృపతో అభివృద్ధి మార్గంలో పయనించాలి



- సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన దేవాలయం ఏర్పాటు
- ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**గుమ్మడిదల, మార్చి 12( సిరి న్యూస్) :** గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని 1వ వార్డు లోని దాసరిగడ్డలో సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ అమ్మవారి నూతన దేవాలయం నిర్మాణం పూర్తయింది. ఈ దేవాలయాన్ని సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తన సొంత నిధులతో నిర్మించి ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సంధ్య మాట్లాడుతూ నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా అభివృద్ధి మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు. ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మిక వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ దేవాలయాన్ని నిర్మించినట్లు తెలిపారు. దేవాలయ నిర్మాణం పూర్తయిన సందర్భంగా ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠతో పాటు బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మార్చి 14 వరకు ఆలయంలో పలు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జరిగే విగ్రహ ప్రతిష్ఠ, ప్రత్యేక పూజలు, బోనాల ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై నల్ల పోచమ్మ తల్లి కృపను పొందాలని పిలుపునిచ్చారు.

## హెచ్ పీవీ వ్యాక్సిన్ సెంటర్ ప్రారంభం




**నర్సాపూర్ మార్చి 12 (సిరి న్యూస్) :** నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో 14,15 సంవత్సరాల బాలికలకు హెచ్ పీ వి టీకాను సెంటర్ ను గురువారం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రులో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రారంభించారు పంపిణీ చేశారు ఈ టీకా వలన గర్భాశయ క్యాన్సర్ ను నివారించేందుకు ఇటీకా ఎంతో సురక్షితమైందని ఎమ్మెల్యే అన్నారు బాలికల ఆరోగ్య రక్షణలో ఇది కీలక కీలకమైనదని బాలికలు ఈ టీకాలు వేయించుకోగలరని అన్నారు ఈ కార్యక్రమంలో పురపాలక చైర్పర్సన్ లక్ష్మి, ఆస్పత్రి సూపరిండెంట్ పావని వైద్య సిబ్బంది తదిరులు పాల్గొన్నారు






## రాంపూర్‌లో ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం





**కొల్చారం మార్చ్ 12 ,,(సిరి న్యూస్) :**కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా ప్రశాంత్ ఉపాధ్యక్షుడిగా జంగిడి కృష్ణ కొల్చారం ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలు గురువారం కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా కుడి చనం ప్రశాంత్ ఉపాధ్యక్షుడిగా జింగిటి కృష్ణ కార్యదర్శిగా బాలరాజ్ సలహాదారులుగా పోచయ్య కోశాధికారిగా మంద సోమశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంపూర్ గ్రామ లో ఉన్న ముదిరాజ్ కులస్తులకు అందుబాటులో ఉంటూ పెద్దమ్మతల్లి వార్షికోత్సవాలు ఘనంగా జరుపుతామని పేర్కొన్నారు రాజకీయాలకు అతీతంగా అన్ని రంగాలు ముదిరాజులు ముందుండాలని తెలిపారు అనంతరం పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగమేశ్వర్ గ్రామస్తులు రాజు సాయిరాం రాము యాదగిరి నాగరాజ్ మధు రవి ముదిరాజ్ తో పలువురు పెద్ద ఎత్తున ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# వీరభద్ర నామస్మరణతో అగ్నిగుండాల మహోత్సవం

- నేడు వీరభద్ర స్వామి కళ్యాణోత్సవం
- కళ్యాణోత్సవానికి భారీగా తరలిరండి: చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి

**గుమ్మడిదల, మార్చి 12 (సిరి న్యూస్)** : శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి ఆలయం వద్ద అగ్నిగుండాల కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో వీరభద్ర నామస్మరణల మధ్య ఈ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. రాజగోపురం ఎదుట ఏర్పాటు చేసిన అగ్నిగుండాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. అనంతరం ఆలయం నుంచి భద్రకాళి సమేత వీరభద్ర స్వామివారిని పొన్న వాహన సేవలో ఊరేగింపుగా తీసుకువచ్చారు. అర్చకులు మంత్రోచ్చారణలు చేస్తుండగా, భక్తులు దండకాలు వేస్తూ స్వామివారి నామస్మరణతో ఊరేగింపులో పాల్గొన్నారు. ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన అగ్నిగుండాల వద్ద అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, గ్రామ పెద్దలు, వతన్‌దారులు కలిసి అగ్నిగుండాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. జైహో వీరభద్ర స్వామి నామస్మరణలతో భక్తులు అగ్నిగుండాలను తొక్కుతూ తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమం ఆలయ బ్రహ్మోత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు చక్రపాణి, విజయ లక్ష్మి, జైపాల్ రెడ్డి, ధర్మకర్తలు భాజా భాస్కర్ గౌడ్, ఆలయ సిబ్బంది సోమయ్య, గ్రామ పెద్దలు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ సిబ్బంది, అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**నేడు వీరభద్ర స్వామి కళ్యాణోత్సవం, భారీగా తరలిరండి: చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి**

బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం భద్రకాళి సమేత వీరభద్ర స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, కార్యనిర్వహణ అధికారి శశిధర్ గుప్తా తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటల 45 నిమిషాలకు ఆలయం ముందున్న కళ్యాణ మండపంలో స్వామివారికి అమ్మవారికి కళ్యాణోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# శిశు గృహం, సఖి కేంద్రం ఆకస్మిక తనిఖీలు



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 12 (సిరి న్యూస్)** : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవానిచంద్ర సూచనలతో గురువారం సంగారెడ్డి జిల్లాలోని శిశు గృహం, సఖి కేంద్రంలోన్యాయ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిశు గృహంలో ఉన్న పిల్లల పట్ల అధికారులు మరియు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి వారి సంరక్షణ, సంక్షేమంపై మరింత బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పిల్లలు క్రమశిక్షణతో ఉండేలా మార్గనిర్దేశం చేయడంతో పాటు, వారి ఆరోగ్యం, విద్య మరియు సాధారణ బాగోగులను పర్యవేక్షించాలని తెలిపారు. అలాగే, శిశు గృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సఖి కేంద్రాన్ని సందర్శించే బాధిత మహిళల సమస్యలను సున్నితంగా పరిగణించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. న్యాయ సంబంధిత సమస్యలు ఎదుర్కొనే వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని తెలిపారు. ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం సంగారెడ్డిలో సంప్రదించవచ్చని తెలిపారు.



## క్రీడా పోటీలలో గుమ్మడిదల
# మహిళల ప్రథమ స్థానం



**గుమ్మడిదల, మార్చి 12 (సిరి న్యూస్** : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుమ్మడిదల మహిళలు డార్జ్ బాల్ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచారు. మహిళా దినోత్సవం సందర్భంగా పటాన్ చెరువు మైత్రి క్రీడా మైదానంలో నిర్వహించిన క్రీడా పోటీలలో గుమ్మడిదల గ్రామానికి చెందిన స్వయం సహకార సంఘాల నుండి పాల్గొన్న మహిళలు డార్జి బాల్, టెన్ని కాయిట్, మ్యూజికల్ చైర్స్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో డార్జ్ బాల్ క్రీడలో నల్లవల్లి గ్రామానికి చెందిన వివో ఏ స్రవంతి టీం సభ్యులు పదమ బహుమతి పొందగా టెన్ని కాయిట్ మల్లేశ్వరి, మ్యూజికల్ చైర్ లో అనిత గెలుపొందారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ క్రీడా పోటీలలో నియోజకవర్గ స్థాయిలో గుమ్మడిదల మండలానికి చెందిన మహిళలు పోటీలో పాల్గొనడం ప్రథమ స్థానంలో గెలుపొందడం జరిగినందున పలువురు వారిని అభినందించారు. అన్ని గ్రామ ప్రజలకు ప్రేరణగా నిలిచారు. ఈ పోటీల ద్వారా స్థానిక మహిళలు క్రీడా ప్రతిభ, చురుకైన శ్రద్ధ, సామర్థ్యం ప్రతిబింబించింది. గ్రామం నుండి వచ్చిన మహిళల సృజనాత్మకత, సామర్థ్యం మరియు ఉత్సాహం స్థానిక సమాజంలో మహిళల శక్తిని గుర్తించించింది. ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన సభ్యులకు పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆయన సతీమణి యాదమ్మ చేతిలో మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పడమటి లక్ష్మి, అరుంధతి, అరుణ, దీప, అశ్విని పాల్గొన్నారు.

# బ్యాంకు, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్ అధికారులతో సమావేశం

- ఈనెల 28న జాతీయ లోక్ అదాలత్
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర




**సంగరెడ్డి ప్రతినిధి, మార్చి 12 (సిరి న్యూస్)** : సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా గురువారం సంగారెడ్డి కోర్టు ప్రాంగణంలో బ్యాంకు, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.భవాని చంద్ర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాజీ చేసుకునే అవకాశం ఉన్న బ్యాంకు, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్ సంబంధిత కేసులను జాతీయ లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. చిన్న చిన్న తగాదాల కారణంగా కేసులు నమోదై కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, ధనం వృథా చేసుకోవడం కన్నా, ఇరువర్గాలు పరస్పర సమ్మతితో లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకుని సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవాలని సూచించారు. న్యాయవాదులు ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి పూర్తి సహకారం అందించాలని, కేసులు రాజీ ద్వారా పరిష్కారమవడం ద్వారా కక్షిదారులకు తగిన నష్టపరిహారం అందేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య , లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ్ , బ్యాంకు అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులు, ఇన్సూరెన్స్ స్టాండింగ్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా ప్రతినిధులు ప్రజా సేవే లక్ష్యంగా పని చేయాలి

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,
- సిద్దిపేటలో ప్రజా పాలన-ప్రగతి 99 రోజుల కార్యాచరణపై అవగాహన కార్యక్రమం





**సిద్దిపేట, మార్చి 12( సిరి న్యూస్) :** ప్రజాప్రతినిధులు ప్రజా సేవే ప్రధాన లక్ష్యంగా భావించి సమాజానికి సేవ చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘ భవనంలో గురువారం "ప్రజాపాలన - ప్రగతి 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక"పై మున్సిపల్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధ్యక్షత వహించారు.కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్ (ఎసీఎల్బీ) అబ్దుల్ హమీద్ ,వివిధ శాఖల అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమాన్ని ఐదు దశల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, రోడ్డు భద్రత, సంక్షేమ కార్యక్రమాలు, రైతు సంక్షేమం, విద్యా కార్యక్రమాలు, యువజన క్రీడలు, మహిళా అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై వివిధ శాఖలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తాయని వివరించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు కట్టుబడి పనిచేయాలని సూచించారు.గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గ్రామాల్లో పిచ్చి మొక్కలను తొలగించాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి దశరథ్, జిల్లా అటవీ శాఖ అధికారి పద్మజా రాణి, అదనపు డీసీపీ కుషాల్కర్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్యతో పాటు ఇతర శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.





Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.